గ్రేట్ బ్రాండ్ tcs

4 శాతం తగ్గిన లీడింగ్ బ్రాండ్స్ విలువ

కొత్తగా జాబితాలో చేరిన ఎస్‌బీఐ



ముంబై : మన దేశంలో అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఎంపికైంది. గత సంవత్సరం కూడా టీసీఎస్ అత్యంత విలువైన బ్రాండ్‌గా నిలిచింది. కంపెనీ బ్రాండ్ విలువ 43 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు మార్కె టింగ్ డేటా, అనలిటిక్స్ సంస్థ కంటార్ తన నివేదికలో పే ర్కొంది. బిజినెస్ టెక్నాలజీ కేటగిరిలో కఠినమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, టీసీఎస్ ఈ ఘనత సాధించినట్లు తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న డిజిటల్ పరివర్తను టీసీఎస్ విజయవంతంగా ఆదాయంగా మార్చుకుం టున్నదని పేర్కొంది.

తగ్గిన విలువ...

ఈ సంవత్సరం అగ్రగామి 75 విలువైన భారతీయ బ్రాండ్‌ల విలువ 4 శాతం తగ్గి 379 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు కంటార్ తన నివేదికలో పేర్కొంది.

రెండో స్థానంలో హెచ్‌డీఎఫ్‌సీ, మూడో స్థానంలో ఇన్ఫోసిస్, 4వ స్థానంలో ఎయిర్ టెల్ ఉన్నాయి. గత సంవత్సరం కూడా ఈ కంపెనీలు ఇదే స్థానాల్లో నిలిచాయి. ఈ సారి భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) చేరిందని కంటారా తెలిపింది.

కంపెనీ విక్రయాల్లో, విదేశీ అమ్మకాల వాటా గణనీయంగా ఉన్న కారణంగా టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి బ్రాండ్ల విలు తగ్గిందని తెలిపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో కీలకంగా వ్యవహరిస్తున్న సర్వీసెస్ ప్లాట్‌ఫామ్స్, బిజినెస్ టెక్నాలజీ రంగంలోని కంపెనీల బ్రాండ్ల విలువ పడిపోయినట్లు పేర్కొం ది. అంతర్జాతీయ ఒత్తిళ్లు, ఆర్థిక వ్యవస్థల మందగమనం భ యాలు, భౌగోళిక రాజకీయాల అనిశ్చితుల ప్రభావం చూ పినట్లు తెలిపింది. ఈ సంవత్సరం టీసీఎస్ బ్రాండ్ విలువలో 6 శాతం, ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువలో 17 శాతం క్షీణత నమోదు చేసినట్లు తెలిపింది.

బ్రాండ్స్‌లో బలంగా ఉన్న భారత్

బ్రాండ్‌ల విలువ విషయంలో భారత్ బలంగా ఉందని కంటార్ స్పష్టం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా బ్రాండ్ల విలువలో 20 శాతం క్షీణత నమోదు కాగా, భారత్‌లో కేవలం 4 శాతం మాత్రమే నమోదైనట్లు పేర్కొంది. కరోనా తరువాత వచ్చిన రికవరీ ప్రభావం తగ్గినప్పటికీ, దేశీయ వినియోగం వల్ల భారత్ ఈ విషయంలో బలంగా ఉందని వివరించింది. ప్రపంచ వ్యాప్తంగా టెక్ రంగంలో బ్రాండ్ విలువ 23 శాతం పడిపోగా, భారత్‌లో ఇది 14 శాతంగా ఉందని తెలిపింది. దేశ జీడీపీ ఏటా 7 శాతం సీఎన్‌జీఆర్ చొప్పున వృద్ధి చెందినట్లు గుర్తు చేసింది. ఇదే బ్రాండ్‌ల విలువ మాత్రం 19 శాతం పెరిగినట్లు తెలిపింది. రానున్న సంవత్సరాల్లో మరింత వేగవంతమైన వృద్ధిఇ నమోదవుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. కేటగిరీలవారీగా చూస్తే టెక్నాలజీ తరువాత వాహన రంగ బ్రాండ్ల విలువలో అత్యధికంగా 19 శాతం వృద్ధి నమోదైనట్లు కంటార్ పేర్కొంది. టీసీఎస్ బ్రాండ్ విలువ 59 శాతం పెరిగి 1.90 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు తెలిపింది. మహీంద్రా కంపెనీ విలువ 19 శాతం పెరిగి 2.01 బిలియన్ డాలర్లకు చేరింది. మొత్తం భారతీయ బ్రాండ్‌ల విలువకు ఆర్థిక సేవలు, టెలికాం విభాగాలు కూడా గణనీయమైన వాటాను సమకూ ర్చాయని నివేదికలో వెల్లడించింది.

మొత్తం 106 కెటరిగీల్లో 1,500 బ్రాండ్స్‌పై 1,27,634 అభిప్రాయాలను సేకరించి విశ్లేషించినట్లు తెలిపింది. కంపెనీల స్టాక్ మార్కెట్ విలువ, వెల్లడించన ఆర్థిక ఫ లితాలు వంటి వాటి ఆధారంగా కంపెనీల విలువను లెక్కించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విలువను 33,612 మిలియన్ డాలర్లుగా, ఇన్ఫోసిస్ విలువను 24,170 మిలియన్ డాలర్లుగా, ఎయిర్ టెల్ విలువ 22,517 మిలియన్ డాలర్లుగా, ఎస్‌బీఐ విలువ 14,483 మిలియన్ డాలర్లు, ఐసీఐసీఐ బ్యాంక్ విలువ 12,976 మిలియన్ డాలర్లు, ఏషియన్ పెయింట్స్ విలువ 12,839 మిలియన్ డాలర్లు, రిలయన్స్ జియో విలువ 11,773 మిలియన్ డాలర్లు, కొటక్ మహీంద్రా బ్యాంక్ విలువ 10,332 మిలియన్ డాలర్లు, హెచ్‌సీఎల్ టెక్నాలజీ విలువ 9,361 మిలియన్లుగా కంటారా టాప్ 10 కంపెనీల విలువను నివేదికలో వెల్లడించింది. ఈ సారి టాప్ 75 జాబితాలోకి నాలుగు కొత్త కంపెనీలు వచ్చా యి రెండు కంపెనీలు గతంలో ఉండి కొంత కాలం తరువాత మళ్లీ జాబితాలోకి వచ్చాయి. రీ ఎంట్రీ ఇచ్చిన ఫోన్‌పే 21వ స్థానంలో, ఫిన్‌టెక్ బ్రాండ్ క్రీడ్ 48వ ర్యాంక్‌లో ఉంది. ఈ సారి ర్యాంకింగ్‌లోకి వచ్చిన వాటిలో షేర్‌చాట్, ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థస్టార్ ఉన్నాయి. 2023లో టాప్ 50లో ఉన్న కంపెనీల విలువ 2014లో 69.6 బిలియన్ డాలర్లుగా ఉంటే, 2023 నాటికి వీటి విలువ ఉంటే, ప్రస్తుతం వాటి విలువ 339.9 మిలియన్ డాలర్లకు చేరింది.

మంగోలియాలో మెగా క్రూడ్ ఆయిల్ రిఫైనరీ

నిర్మించనున్న ఎంఈఐఎల్

- ప్రాజెక్టు విలువ 648 మిలియన్ డాలర్లు
- మంగోలియాలో ఇప్పటికే రెండు ప్రాజెక్టులు చేపట్టిన మేఘా సంస్థ
- మూడో ప్రాజెక్టు నిర్మాణ ఒప్పందంపై సంతకం చేసిన మంగోల్ ఆయిల్ రిఫైనరీ, మేఘా ప్రతినిధులు

అమరావతి, ఆంధ్రప్రభ: మంగోలియాలో అత్యాధునిక క్రూడ్ ఆయిల్ రిఫైనరీని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్) నిర్మించనుంది. ఇది మంగో లియాలో మేఘా సంస్థ చేపట్టే మూడో భారీ ప్రాజెక్ట్. దీని విలువ 648 మిలియన్ అమెరికన్ డాలర్లు . భారత కరెన్సీలో రూ 5400 కోట్లు. ఇటీవల మంగోల్ రిఫైనరీ సంస్థ నుంచి లెట ర్ అఫ్ అగ్రిమెంట్ ను మేఘా సంస్థ అందుకుంది. రిఫైనరీ నిర్మాణ ఒప్పందం పై శుక్రవారం మంగోల్ రిఫైనరీ, మేఘా ఇంజనీరింగ్ సంస్థల మధ్య మంగోలియా రాజధాని ఉలా న్బాతర్ లో ఒప్పందం జరిగింది. ఒప్పందం పై ఎంఈఐఎల్ ఎండీపీ వీ కృష్ణారెడ్డి సమక్షంలో మంగోల్ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్టాన్సెట్సెగ్ దర్శవా ఎం ఈ ఐ ఎల్ హైడ్రోకార్బన్స్ విభాగం అధ్యక్షుడు పీ రాజేష్ రెడ్డి సంతకాలు చేశారు. ఆయిల్ వెలికితీత, రవాణా, శుద్ధి రంగాల్లో ఇప్పటికే సేవలు అందించటంతో పాటు ఆన్ షోర్, ఆఫ్ షోర్ కార్యక లాపాలు నిర్వహిస్తున్న మేఘా సంస్థ మంగోలియా లో చేపట్టిన మూడో ప్రాజెక్ట్ ఇది. ఇప్పటికే మంగోలియా లో తొలి గ్రీన్ ఫీల్డ్ ఆయిల్ రిఫైనరీ ని 598 మిలియన్ అమెరికన్ డా లర్లతో మేఘా ఇంజనీరింగ్ సంస్థ నిర్మిస్తోంది. ఆధునిక సాం కేతిక పరిజ్ఞానం ఉపయోగించి 189 మిలియన్ల అమెరికన్ డాలర్లతో క్యాప్టివ్ పవర్ ప్లాంట్ ను కూడా మేఘా ఇంజ నీరింగ్ నిర్మిస్తోంది. ఈ మూడు ప్రోజెక్టుల విలువ 1. 436 బిలియన్ అమెరికన్ డాలర్లు.

ముత్తూట్ మనీ.. ఏపీలో కొత్తశాఖ

హైదరాబాద్ : ముత్తూట్ మనీ లిమిటెడ్ విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని కొత్తూర్‌లో కొత్త శాఖను ప్రారంభించింది. దేశంలో అతి పెద్ద గోల్డ్ కంపెనీగా ఉన్న ము త్తూట్ ఫైనాన్స్‌కు ముత్తూట్ మనీ అనుబంధ సంస్థగా ఉంది. బ్రాం చ్‌ను తూర్పు గోదావరి కాపు కార్పో రేషన్ ఛైర్మన్ మామిడి శ్రీకాంత్ ఈ బ్రాంచ్‌ను ప్రారంభించారు. కార్య క్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ ప్రతి నిధులు ఎస్.ఎన్.ఎస్.ఎస్ శ్రీనివాస రావు, శ్రీహరి, రాజశేఖర్, ఈశ్వర్ రావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లాభాల్లో ముగిసిన మార్కెట్లు

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాలతో ముగిశాయి. అంతర్జా తీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మన మార్కెట్లకు అండగా నిలిచాయి. సెన్సెక్స్ ఒక దశలో 600 పాయింట్లకు పైగా పెరిగి ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. గురువారం నాడు భారీ నష్టాలతో శుక్రవారం నాడు సూచీలకు కనిష్టాల వద్ద కొనుగోళ్ల అండలభించింది. దీంతో సూచీలు లాభాల బాటలో పయనించాయి. గరిష్టాల వద్ద అమ్మకాలు పెరగడంతో సూచీలు కిందకు దిగి వచ్చాయి. డాలర్ ఇండెక్స్ బలహీనపడటం కూడా మన మార్కెట్లకు కలిసి వచ్చింది. సెన్సెక్స్ 320.09 పాయింట్ల లాభంతో 65828.41 వద్ద ముగింది. నిఫ్టీ 114.75 పాయింట్ల లాభంతో 19638.30 వద్ద ముగిసింది. బంగారం 10 గ్రాముల ధర 432 రూపాయు పెరిగి 57560 వద్ద ట్రేడయ్యింది. వెండి కిలో ధర 2051 రూపాయలు పెరిగి 72651 వద్ద ట్రేడయ్యింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 83.23 రూపాయలుగా ఉంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

నిట్ నెం.66 నుండి 70/ఇఇ/ర.భ/మదనపల్లి/2023-24 **తేది: 25.09.2023**

మదనపల్లి డివిజను పరిధిలో 5 పనులకు సుమారు రూ.66.44 లక్షలతో 2023-24 సం॥నకు వార్షిక మరమ్మతు రోడ్డు పనులు చేయుటకు ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. టెండర్లను దాఖలా చేయుటకు ఆఖరి తేది: 04.10.2023, మ. 3.00 గం.ల వరకు. వివరాలు www.tender.apeprocurement.gov.in ఫోన్: 08571-226878

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, (ర.భ), మదనపల్లి

Ro.No. 11085/CL/Advt/1/1/2021-22, Dt: 29.09.2023

NELCAST LIMITED

CIN : L27109AP1982PLC003518

Regd. Office: 34, Industrial Estate, Gudur - 524 101. **Tel :** 08624 - 251266. **Fax :** 08624 - 252066. **Website :** www.nelcast.com **Email:** nelcast@nelcast.com

ఆన్‌లైన్ డిస్ప్యూట్ రిజల్యూషన్ పోర్టల్ గురించి తెలియజేస్తూ వాటాదారులకు సమాచారం

నెల్‌కాస్ట్ లిమిటెడ్ యొక్క ఇన్వెస్టర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సర్క్యులర్ నెం. SEBI/HO/OIAE/OIAE IAD-1/P/CIR/2023/135 తేది: ఆగస్టు 4, 2023 తో చదవబడే సర్క్యులర్ నెం. SEBI/HO/OIAE/OIAE_IAD-1/P/CIR/2023/131 తేది: జులై 31, 2023 ప్రకారం సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) వారు ఇతర విషయాలతోపాటు ఇన్వెస్టర్స్ / క్లెయిమ్స్ మరియు లిస్టెడ్ కంపెనీలు (వారి రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్లు సహా) లేదా సెక్యూరిటీ మార్కెట్‌లో పేర్కొనబడిన ఇంటర్మీడియరీస్/రెగ్యులేటెడ్ ఎంటిటీస్ మధ్య ఇండియన్ సెక్యూరిటీస్ మార్కెట్‌లో ఆన్‌లైన్ వివాదాల పరిష్కారానికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేశారు మరియు కామన్ ఆన్‌లైన్ డిస్ప్యూట్ రిజల్యూషన్ పోర్టల్ (ఓడిఆర్ పోర్టల్) ప్రారంభించారు. సదరు సర్క్యులర్లను సెబీ వెబ్‌సైట్‌తో పాటు 'ఇన్వెస్టర్స్' సెక్షన్ క్రింద కనిపించే 'ఇన్ఫర్మేషన్ / డిస్‌క్లోజర్' టాబ్ క్రింద www.nelcast.com వద్ద కంపెనీ యొక్క వెబ్‌సైట్‌పై చూడవచ్చును.

ఏవేని ఇన్వెస్టర్ సమస్యల కొరకు స్కోర్స్ పోర్టల్ యొక్క ప్రస్తుత ఫ్రేం వర్క్ యధావిధిగా అమలులో ఉండగలదని దయచేసి గమనించగలరు. ఇన్వెస్టర్ ముందుగా అతడు / ఆమె / వారి సమస్యలను నేరుగా కంపెనీతో చేపట్టుటకు ఇతర విషయాలతోపాటు పై సదరు సెబీ సర్క్యులర్ వీలు కల్పిస్తుంది. ఒకవేళ సమస్యలు సంతృప్తికరంగా పరిష్కారం కానట్లయితే, ఇన్వెస్టర్, స్కోర్స్ మార్గదర్శకాలను అనుసరించి అందులో ఏర్పాటు చేసిన ప్రక్రియ ప్రకారం స్కోర్స్ పోర్టల్ ద్వారా దానిని ఎస్కలేట్ చేయవచ్చును. సమస్యల పరిష్కారం కొరకు ఇట్టి ఆప్షన్లు ఉపయోగించిన తరువాత కూడా, ఒకవేళ ఇన్వెస్టర్ ఔట్‌కంతో సంతృప్తి చెందనట్లయితే, అతడు / ఆమె / వారు ఆన్‌లైన్ ఓడిఆర్ పోర్టల్ ఉపయోగించుట ద్వారా ఏదేని సర్వీస్ రిక్వెస్ట్ / సర్వీస్ సంబంధిత ఫిర్యాదుల యొక్క ఏవేని పరిష్కారం కాని ఇష్యూను తగు విధంగా పరిష్కరించుట కొరకు రిఫర్ చేయవచ్చును. ఓడిఆర్ పోర్టల్ చేరుటకు వెబ్‌లింక్ https://smartodr.in/login. తదుపరి వివరాల కొరకు దయచేసి పైన తెలిపిన సెబీ సర్క్యులర్లను చూడండి.

For NELCAST LTD.
Sd/-
(S.K. SIVAKUMAR)
Company Secretary

Place : Gudur
Date : 29th September 2023

Special Collector (L.A), GNSS, Kadapa
Proceedings No. C/148/2023 Dated: 26.09.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వై.యస్.ఆర్.జిల్లా
ఫారం - సి
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(6/12 నియమం చూడండి)

ఆర్.సి.నెం.బి/46ఎ/2017 **తేది: 13-09-2023**

క్రింద చూపిన విధంగా, ప్రజా ప్రయోజనార్థం అంటే "సర్వరాయసాగర్ నుండి 8 ఆర్ డిస్ట్రిబ్యూటరీ ఎడమ ముఖ్య కాలువ త్రవ్వుట కొరకు" కీర్తిపల్లె గ్రామము, వి.యన్.పల్లి మండలం వై.యస్.ఆర్. జిల్లా లోని మొత్తం 5.35 ఎకరముల (పట్టా భూములు) అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం / ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), జి.యన్.యస్.యస్. కడప వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : వై.యస్.ఆర్.కడప **గ్రామము : కీర్తిపల్లె**
మండలము : వి.యన్ పల్లి

క్రమ సం. ఖ్య	సర్వే నెం	హక్కు రకం	భూమి రకం	సేకరణ క్రింద ఉన్న విస్తీర్ణం (ఎకరములలో)	ఆసక్తిగల వారి వ్యక్తి పేరు మరియు చిరునామా శ్రీ/శ్రీమతి	హద్దులు				చెట్లు, కట్టడాలు వగైరా వివరములు
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	
1	2	3	4	5	6	7	8	9	10	11
1	203/2	దానం	మెట్ట	0.29	రామిరెడ్డి విశాలి భర్త ప్రతాప్ రెడ్డి	203/1	204	203/1	206	ఈ భూములలో చెట్లు, సమాధులు, కట్టడములు ఏమియును లేవు
2	204/1	దానం	మెట్ట	0.02	పాతూరి మారుతీదేవి భర్త రామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి	203	204/2	228	204/2	
3	204/2	అను వంశీకం	మెట్ట	0.43	పాతూరి మారుతీదేవి భర్త రామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (0.30) రామిరెడ్డి సావిత్రమ్మ భర్త వెంకట రెడ్డి (0.06) రామిరెడ్డి వెంకటరామి రెడ్డి తండ్రి జయరామి రెడ్డి (0.07)	203	204/3	228	206	
4	206/1బి	అను వంశీకం	మెట్ట	0.18	నూకబోయిన వీరప్రసాద్ తండ్రి చిన్న వీరయ్య	206/1ఎ	206/1సి	206/2బి	207	
5	206/2బి	అను వంశీకం	మెట్ట	0.26	రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి	206/2ఎ	206/2సి	203	207	
6	207/2	అను వంశీకం	మెట్ట	0.38	శ్రీ రామస్వామి దేవతా ఇనాం	207/1	207/3	206	208	
7	208/1బి	అను వంశీకం	మెట్ట	0.09	రాచమల్లు ఈశ్వరరెడ్డి తండ్రి బయపురెడ్డి	208/1ఎ	208/1సి	208/2బి	209	
8	208/2బి	దానం	మెట్ట	0.21	నలివల వెంకటరెడ్డి తండ్రి వెంకట రామిరెడ్డి (0.105) నాలవల వెంకట శ్రీధర్ రెడ్డి తండ్రి వెంకటరామిరెడ్డి (0.105)	208/2ఎ	208/2సి	207	208/1బి	
9	209/1బి	అను వంశీకం	మెట్ట	0.10	రాచమల్లు ఈశ్వరరెడ్డి తండ్రి బయపురెడ్డి	209/1ఎ	209/1సి	209/2బి	210	
10	209/2బి	దానం	మెట్ట	0.17	నలివల వెంకటరెడ్డి తండ్రి వెంకటరామిరెడ్డి (0.085) నాలవల వెంకట శ్రీధర్‌రెడ్డి తండ్రి వెంకటరామిరెడ్డి (0.085)	209/2ఎ	209/2సి	208	209/1బి	
11	210/2	అను వంశీకం కొనగోలు	మెట్ట	0.64	చిట్టిబోయిన చంద్రశేఖర్ తండ్రి సుబ్బరాయుడు (0.30) మొలకల రాజశేఖర్ రెడ్డి తండ్రి మొలకల నారాయణ రెడ్డి (0.34)	210/1	210/3	210/1, 209	214	
12	213/3బి	అను వంశీకం	మెట్ట	0.04	కమలాపురం రామసుబ్బన్న తండ్రి సుబ్బన్న	213/3ఎ	214	213/3ఎ	213/2	
13	214/2	అను వంశీకం	మెట్ట	1.01	నలివెల శివలక్షుమ్మ భర్త ప్రతాప్‌రెడ్డి	214/1, 213	214/3	210	216	
14	216/3ఎ	అను వంశీకం	మెట్ట	0.09	కె.రాజ తండ్రి ఆదినారాయణ	213	216/3బి	214	216/2	
15	228/1బి	అను వంశీకం	మెట్ట	0.14	రామిరెడ్డి ప్రసాద్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి	228/1ఎ	228/1సి	228/2సి	204	
16	228/2బి	అను వంశీకం	మెట్ట	0.12	పల్లా గంగాధర తండ్రి కృష్ణ	228/2ఎ	228/2సి	228/3బి	228/1బి	
17	228/3బి	అను వంశీకం	మెట్ట	0.12	పట్టుపోగుల నాగలలిత భర్త పట్టుపోగుల విజయభాస్కర్	228/3ఎ	228/3సి	229	228/2బి	ఈ భూములలో చెట్లు, సమాధులు, కట్టడములు ఏమియును లేవు
18	229/2	అను వంశీకం	మెట్ట	0.40	రామిరెడ్డి వెంకటరెడ్డి తండ్రి నారపురెడ్డి	229/1	229/3	230	228	
19	230/2	కొను గోలు	మెట్ట	0.19	సిరిగిరెడ్డి తులసమ్మ భర్త యస్.యల్లారెడ్డి	230/1	230/3	289	229	
20	289/2బి	అను వంశీకం	మెట్ట	0.23	కొక్కు రామకృష్ణయ్య తండ్రి వీరయ్య	289/2ఎ	289/2సి	289/3బి	230	
21	289/3బి	అను వంశీకం	మెట్ట	0.19	నూకనబోయిన చంద్రమౌళి తండ్రి గంగన్న	289/3ఎ	289/3సి	289/5బి	289/2బి	
22	289/5బి	అను వంశీకం	మెట్ట	0.05		289/5ఎ	289/5ఎ	289/5ఎ	289/3బి	
			ఘనమైన మొత్తము	5.35						

ఏదైనా పని రోజున పని గంటలలో (సమయంలో) ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) జి.యన్.య-స్. యస్. విభాగము-3, ముద్దనూరు వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్‌ను పరిశీలించవచ్చు భూసేకరణ అధికారి/ప్రత్యేక ఉపకలెక్టర్, జి.యన్.యస్.యస్. విభాగము-3, ముద్దునూరు మరియు వారి సిబ్బంది ప్రత్యేక ఉప తహశీల్దార్ మరియు ప్రత్యేక సర్వేయర్‌కి భూమిలోకి ప్రవేశించి, సర్వే చేయడానికి ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలగించడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్ని ఇతర చర్యలను చేయడానికి ప్రత్యేక కలెక్టర్ (భూ.సే), జి.యన్.యస్.యస్., కడప అధికారి అధికారాన్ని ఇవ్వడమైనది.

ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) జి.యన్.యస్.యస్. విభాగము-3, ముద్దనూరు వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క లావాదేవీకి అంటే, అమ్మకం/కొనుగోలు వంటి వాటికి కారణం కాకూడదు లేదా అటువంటి భూమిపై ఏ విధమైన రుణభారంలను సృష్టించరాదు.

భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే మరియు నష్టపరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న / ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను, ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను రోజులు) లోపల భూమి పై ప్రయోజనం ఉన్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- శ్రీ ఎం. రాంమోహన్ బి.ఎ.,
స్పెషల్ కలెక్టరు (భూ.సే), జి.యన్.యస్.యస్., కడప

Special Collector (L.A), GNSS,
Kadapa Proceedings No. C/14/2023 Dated: 26.09.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వై.యస్.ఆర్.జిల్లా
ఫారం - సి
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(6/12 నియమం చూడండి)

రిఫరెన్స్ నెం. సి/85/2023 **తేది: 24-08-2023**

క్రింద చూపిన విధంగా, ప్రజా ప్రయోజనార్థం ఫేజ్-2, ప్యాకేజ్-1 లో గాలేరు నగరి సుజల స్రవంతి పథకం క్రింద ఈ క్రింది షెడ్యూలు నిర్దిష్టపరచిన భూములను అనగా కడప జిల్లా, వీరపునాయుని పల్లె మండలము, కొమ్మద్ది గ్రామంలో ప్రజా ప్రయోజనమునకై గాలేరు నగరి సుజల స్రవంతి ప్రధాన కాలువకు కి.మీ. 32.640 నుండి కి.మీ. 66.150 వరకు 4.62 ఎకరముల పట్టా భూములు త్రవ్వకమునకు గాను సమకూర్చు నిమిత్తం అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం / ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి, కడప వారు భావిస్తున్నారు.

షెడ్యూల్

గ్రామము : కొమ్మద్ది **మండలం : వీరపునాయునిపల్లె**

క్రమ సం ఖ్య	సర్వే నెం బర్	హక్కు రకం	భూమి రకం	అక్విజేషన్ క్రింద తీసుకొన్న విస్తీర్ణం (ఎకరాలలో)	ఆసక్తి గల వారి పేరు మరియు చిరునామా	హద్దులు				చెట్లు, కట్టడాలు వగైరా వివరములు రిమార్కులు
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	
					పట్టా భూములు					
1	968/2ఎ	దానము	స.పు	0.55	కొప్పల వైతన్ సాయి కుమార్ రెడ్డి తండ్రి బయపు రెడ్డి	966	969	968/2బి	1114	సిమెంటు ఇటుకల గోడ మరియు సమాధులు -2
2	969/1	దానము	స.పు	0.12	కొప్పల వైతన్ సాయి కుమార్ రెడ్డి తండ్రి బయపు రెడ్డి	968	1114	968	1114	--
3	945	స్వంతం	స.పు	1.65	యాపర్ల వెంకట రమణా రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	1114	946	944	950	--
4	950/1	స్వంతం	స.పు	0.62	యాపర్ల వెంకట రమణా రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	1114	949	945	950/1	--
5	950/2	స్వంతం	స.పు	1.43	యాపర్ల వెంకట రమణా రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.40) మూలి సాంబశివారెడ్డి తండ్రి వెంకట రెడ్డి (1.03)	1114	949	945	950/1	--
6	951/2	స్వంతం	స.పు	0.25	మూలి ప్రభావతి భర్త వీరాంజనేయ రెడ్డి	1114	950	310	133	--
			మొత్తం	4.62						

ఏదైనా పని రోజున పని గంటలలో (సమయంలో) ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) గాలేరు నగరి సుజల స్రవంతి విభాగము-II, కడప వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్‌ను పరిశీలించవచ్చు. భూసేకరణ అధికారి అనగా ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి విభాగము-II, కడప మరియు అతని సిబ్బంది ప్రత్యేక ఉప తహశీల్దార్ ప్రత్యేక సర్వేయర్‌కి భూమిలోకి ప్రవేశించి, సర్వే చేయడానికి ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలగించడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్ని ఇతర చర్యలను చేయడానికి ప్రత్యేక కలెక్టర్ (భూ.సే), గాలేరు నగరి సుజల స్రవంతి, కడప అధికారి అధికారాన్ని ఇవ్వడమైనది.

ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి విభాగము-II, కడప వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క లావాదేవీకి అంటే, అమ్మకం / కొనుగోలు వంటి వాటికి కారణం కాకూడదు లేదా అటువంటి భూమిపై ఏ విధమైన రుణ భారంలను సృష్టించరాదు.

భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే మరియు నష్టపరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న / ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను, ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను రోజులు) లోపల భూమి పై ప్రయోజనం ఉన్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- శ్రీ ఎం.రాంమోహన్ బి.ఎ.,
స్పెషల్ కలెక్టరు (భూ.సే), జి.యన్.యస్.యస్., కడప